క్లుప్తంగా

నాగయ్యకు డాక్టరేట్

తొర్రూరు రూరల్: మండలంలోని చెర్లపాలెం కు చెందిన ధర్మారపు నాగయ్య కాకతీయ విశ్వ విద్యాలయం నుంచి తెలుగులో డాక్టరేట్ అందుకున్నారు. గురువారం నాగయ్యకు డాక్టరేట్ ప్రకటించినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నాగయ్య 'శిరంశెట్టి కాంతారావు రచనలు-సమగ్ర పరిశీలన' అనే అంశంపై ప్రొఫెసర్ పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో చేపట్టిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది.

పత్రాల పరిశీలన

దంతాలపల్లి: ప్రభుత్వం దళితుల అభివృద్ధికి ప్రవేశపెట్టి మంజూరు చేసిన దళితబంధు లబ్ధిదారుల ధ్రువపత్రాలను గురువారం పరి శీలించినట్లు ప్రత్యేక అధికారులు తెలిపారు. పరిశీలనకు మండలంలో ఐదు టీంలను ఏర్పాటు చేసినట్లు, ఆ టీమ్‌ంలో తహసీల్దార్ ఎంపీడీఓ, ఎంపీఓ, సూపరింటెండెంట్, డిప్యూటీ తహసీల్దార్, ఎస్సారెస్పీ ఏఈ, తదితరులు ఉన్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్‌రావు తెలిపారు.

చేయూత

పెద్దవంగర: మరణించిన తమ మిత్రుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆ గ్రామంలో మిత్రులంతా ఏకమై కొంత మొత్తాన్ని పోగు చేసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మండలంలోని పోచంపల్లికి చెందిన బొంత వెంకటేష్ ఇటీవల మృతి చెందాడు. ఆర్థిక స్తోమతలేని ఆకుటుంబాన్ని ఆదుకునేందుకు ఛాలెంజర్స్ యూత్ సభ్యులు(మిత్రులు) అంతా కలిసి గ్రామ ప్రముఖుల సాయంతో రూ. 2.65 లక్షల నగదును పోగు చేసి గురువారం బాధితుడి భార్య మాధవికి అందజేశారు. సాయం అందించిన వారిలో వెంకటేష్, శ్రీనివాస్, సురేష్, మహేష్, సంపత్, గ్రామ ప్రముఖులు ఉప్పలయ్య, భిక్షం, తిరుపతి, ఆలకుంట్ల ఐలయ్య ఉన్నారు.

పదోన్నతి కల్పించాలి

డోర్నకల్: టెట్‌తో సంబంధం లేకుండా అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు వెంపటి సీతారాములు, డీఎస్ వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎస్‌జీటీలకు పదోన్నతులతో కూడిన బదిలీలు కల్పించేలా పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ప్రత్యక్ష చొరవ చూపాలని వారు కోరారు.

సమ్మెకు ప్రజానాట్య మండలి మద్దతు

కురవి : మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు గురువారం ప్రజానాట్యమండలి తన సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి నక్క సైదులు మాట్లాడుతూ కార్మికులు సంఘటితంగా ఉండి సమస్యలను సాధించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, పగిళ్లపల్లి లక్ష్మీ, ఎల్లుట్ల సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

గార్ల: మండలంలోని ముల్కనూరు పీహెచ్‌సీలో నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారితో పాటు ఏఎన్ఎంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం పీహెచ్‌సీ ఎదుట పలు పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. వైస్ ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకట్‌లాల్, సీపీఎం, న్యూడెమోక్రసీ, బీఎస్పీ నాయకులు కె.శ్రీనివాస్, సక్రు, వెంకన్నలు మాట్లాడుతూ స్థానికంగా నివాసం ఉండని వైద్యాధికారితో పాటు ఏఎన్ఎంను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. డీఎంహెచ్ఓ అంబరీష్ ఆందోళనకారులతో ఫోన్‌లో మాట్లాడి ఇరువురిని బదిలీ చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, సత్యం, లోకేశ్వరరావు, మహేశ్వరరావు, ఉపేందర్‌రెడ్డి, శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.

మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు: ఈ నెల 7న తొర్రూరులో నిర్వహించే ఉచిత మెగా హెల్త్ క్యాంపును స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని ప్రైవేట్ డాక్టర్ల ఫోరం మండల అధ్యక్షుడు డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి, బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్‌లు తెలిపారు. ఐఎంఏ, బ్రాహ్మణ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు కరపత్రాలను గురువారం డివిజన్ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగా హెల్త్ క్యాంపును మంత్రి దయాకర్‌రావు, ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ డాక్టర్ ఎస్. సుధాకర్‌రావులు ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు కొల్లావఝ్జుల రమేష్‌శర్మ, ఓలేటి లక్ష్మణాచార్యులు, శ్యామ్, డాక్టర్ కిరణ్‌కుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణతో ఉపాధి

తొర్రూరు రూరల్: కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. శ్రీనిధి, మెప్మాల ఆధ్వర్యంలో మండలంలోని హరిపిరాల, కంఠాయపాలెం, అమ్మాపురం గ్రామాల్లో 4వ విడత కుట్టు శిక్షణ ప్రారంభమైంది. మంత్రి దయాకర్‌రావు సహకారంతో నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మహిళలకు శిక్షణ అందుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, వైస్ ఎంపీపీ ఇట్టె శ్యామ్‌సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధితో మారిన రూపురేఖలు

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్


మహబూబాబాద్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగి రూపు రేఖలు మారాయని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. 17వ వార్డులో సీసీ రోడ్లకు పలు అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మున్సిపాలిటీకి రూ.50 కోట్లు కేటాయించగా ఆ నిధులలో ప్రతి వార్డుకు యాభై లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్‌ఫరీద్, కౌన్సిలర్ పుష్పలత, యాళ్ల మురళీధర్‌రెడ్డి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. గుమ్ముడూర్ రెవెన్యూ పరిధిలో ఆటోనగర్‌కు 12 ఎకరాల స్థలం కేటాయించడాన్ని హర్షిస్తూ మెకానిక్‌లు, వెల్డింగ్ వర్కర్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ నిర్వహించారు. టాడు జిల్లా గౌరవ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి అధ్యక్షత వహించారు.

అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కే ఓటెయ్యండి

కేసముద్రం: తెలంగాణ రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కే, మూడోసారి ప్రజలు ఓట్లేసి గెలిపించాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. తండాల్లో జరిగే పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలను, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్‌ను యువకులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమోహన్, జెడ్పీటీసీ శ్రీనాథ్‌రెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ సుహాసిని దుర్గేష్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు, మండల పార్టీ అధ్యక్షుడు ఎండి.నజీర్‌అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్ పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

గూడూరు: తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలే రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను, మానుకోటలో ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌ను గెలిపిస్తాయని జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ. ఖాసీం అన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ బీఆర్ఎస్‌కు తిరుగులేదన్నా రు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీరన్న యాదవ్, బీఆర్ఎస్ నాయకులు వాంకుడోతు కరార్ సింగ్, మండల కో ఆప్షన్ సభ్యుడు రహీంపాషా, వెంకన్న, హరీష్, వెంకన్న, నవీన్ పాల్గొన్నారు.

మరో ఐదేళ్లు సేవచేసే భాగ్యం కల్పించండి

● డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్


మరిపెడ రూరల్ : రాంపురంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ రూరల్: సీఎం కేసీఆర్ హయాంలో మరో ఐదేళ్ల పాటు డోర్నకల్ నియోజకవర్గానికి సేవ చేసే భాగ్యం కల్పించాలని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ప్రజలను కోరారు. గురువారం మండలంలోని రాంపురం, వెంకంపాడు, అజ్మీరాతండ, వాల్యతండ, తానంచర్ల, మూలమర్రితండ గుండెపుడి, అబ్బాయిపాలెం, ఉల్లెపల్లి, బాల్యతండ, దంటకుంటతండ, మండల కేంద్రాల్లో సుమారు రూ.100కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

రూ.15 కోట్లతో ఆకేరుపై బ్రిడ్జికి శంకుస్థాపన

మండలంలోని ఉల్లెపల్లి, చిన్నగూడూరు మండలం మన్నెగూడెం గ్రామాల మధ్య గల ఆకేరు వాగుపై రూ.15 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి మహబూబాబాద్ ఎంపీ మలోతు కవితతో కలిసి ఎమ్మెల్యే రెడ్యానాయక్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారద రవీందర్‌నాయక్, మున్సిపాలిటీ చైర్మన్ గుగులోతు సింధు, పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ గాదె అశోక్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రఘురాములు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని పథకాలు బీఆర్ఎస్‌తోనే

మరిపెడ: ప్రజలకు అందించేందుకు అన్ని పథకాలు బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపన చేశారు. స్థానిక ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గృహలక్ష్మి మంజూరీ ఉత్తర్వులు, కేసీఆర్ స్పోర్ట్స్‌కిట్‌లు, బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, మున్సిపల్ చైర్మన్ సింధూర రవికుమార్, ఎంపీపీ అరుణరాంబాబు, జెడ్పీటీసీ శారదరవిందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకన్న, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలో మహిళలకు తోడ్పాటు


మాట్లాడుతున్న నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్

మహబూబాబాద్ రూరల్ : నాబార్డు ద్వారా గ్రామీణ ప్రాంతంలోని మహిళలకు వ్యవసాయ రంగంలో తోడ్పాటును అందించడం జరుగుతుందని నాబార్డు వరంగల్ జిల్లా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎల్.చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని సంద్రలగూడెం రైతు వేదికలో సాయి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నాబార్డు ఆర్థిక సహకారంతో ఎల్ఈడీపీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ మహిళలు వ్యవసాయంతో పాటు చిన్న చిన్న కుటీర పరిశ్రమల ద్వారా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మహిళలకు తేనెసాగుపై శిక్షణ ఇస్తున్నారన్నారు. కంబాలపల్లిలోని 30 మంది మహిళలకు తేనెటీగల సాగు తేనె తయారీ విధానంపై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్ర ధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీం ద్వారా 35 శాతం సబ్సిడీలు అందజేస్తామని తెలి పారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి సూ ర్యనారాయణ, సాయి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఎడపాక వెంకన్న, సీఈఓ కడప శిరీష, ప్రతిభ, శ్రీనివాస్, కృష్ణ, సర్పంచ్ జక్క లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

భూ వ్యవహారాల్లో పోలీసుల జోక్యం సరికాదు

తొర్రూరు: ప్రైవేటు భూ వ్యవహారాల్లో పోలీసులు తలదూర్చడం సరికాదని మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్‌రావు అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పోలీసులు నేరాలను అదుపు చేసేందుకు కృషి చేయాలే కానీ విరుద్ధంగా కోర్టులో పెండింగ్‌లో ఉన్న భూ ముల వ్యవహారాల్లో తలదూరుస్తున్నారని తెలిపారు. కోర్టులో ఉన్న భూ వ్యవహారాల్లో సీఐ తలదూరిస్తే డీజీపీ, ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయిస్తామన్నారు.

మెరుగైన వైద్యసేవలకు కృషి

డోర్నకల్: స్థానిక మున్సిపాలిటీ పరిధిలో మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని రెండు, తొమ్మిదవ వార్డుల్లో రూ. 20 లక్షల చొప్పున నిధులతో నిర్మిస్తున్న ఆరోగ్య ఉప కేంద్రం భవనాల నిర్మాణానికి గురువారం చైర్మన్ వీరన్న శంకుస్థాపన చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాధ్విజ, డీఈ విద్యాసాగర్, ఏఈ నరేష్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి


మహబూబాబాద్ రూరల్ : మాట్లాడుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి బెల్లయ్యనాయక్

మహబూబాబాద్ రూరల్ : సీఎం కేసీఆర్ మాట్లాడుతున్న మాయమాటలు, బీఆర్ఎస్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, బీఆర్ఎస్ నేతలు కోటీశ్వరులు అయ్యారని తెలిపారు. సమావేశంలో జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల గుట్టయ్య, సంపంగి రామచంద్రు, ఆరేంద్ర వెంకటేశ్వర్లు, గుగులోత్ వెంకటి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ప్రతి ఎలక్షన్ చివరి సారేనా

దంతాలపల్లి: ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు ప్రతి ఎలక్షన్ చివరిసారేనా అంటూ టీపీసీసీ అధికార ప్రతినిధి బెల్లయ్య నాయక్ ఎద్దేవా చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోయిన సారి ఎలక్ష న్‌లో ఇదే నా చివరి ఎన్నికలు నన్ను గెలిపించాలని ప్రజలను మోసం చేసి గెలిచారన్నారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్ట య్య గౌడ్, ఓబీసీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న యాదవ్, ఎంపీటీసీ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ


డోర్నకల్ : చీరలు పంపిణీ చేస్తున్న చైర్మన్ వీరన్న

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో గురువారం మహిళలకు బతకమ్మ చీరలు పంపిణీ చేశారు. డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, కౌన్సిలర్ కాలా సురేందర్‌జైన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ మల్లం అనిల్, వార్డు అధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేట: మండలంలోని కొమ్ములవంచ, గోపతండా, పెద్దనాగారం స్టేజీ, విశ్రాంతతండా, రామన్నగూడెం గ్రామాల్లో మహిళలకు చీరలను పంపిణీ చేసినట్లు తహసీల్దార్ వివేక్ తెలిపారు. మిగతావి త్వరలో పంపిణీ చేస్తామని చెప్పారు.

దంతాలపల్లి: మండలం వివిధ గ్రామాల్లో బతుకమ్మ కానుకగా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు, ప్రభుత్వం పంపిణీ చేసిన బతకమ్మ చీరలను వివిధ గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కలిసి పంపిణీ చేశారు.

కాషాయ జెండా ఎగరేస్తాం

పెద్దవంగర: పాలకుర్తిలో కాషాయం జెండాను ఎగరేస్తామని జనగామ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలకులను ఓడించేందుకు ప్రజలు ఉవ్విళ్లూరుతున్నారన్నారు.

అర్హులకే దళితబంధు ఇవ్వాలి

కేసముద్రం: అర్హులకే దళితబంధు ఇవ్వాలని దళిత కుటుంబాలు రాస్తారోకో చేపట్టిన సంఘటన గురువారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేసముద్రం స్టేషన్‌లో దళితబంధు పథకం అనర్హులకు ఇచ్చారన్నారు. కేవలం దళారులకు, అధికారపార్టీ అనుచరులకు మాత్రమే దళితబంధు చెందుతుందని ఆరోపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ మా గ్రామంలో తనకు ఎలాంటి సమాచారం లేకుండానే దళితబంధు, గృహలక్ష్మి పథకం కింద ఎంపికచేశారన్నారు. ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించి మా గ్రామంలో సర్వే జరిపి, అర్హులైన వారిని ఎంపిక చేయాలన్నారు. సుమారు గంటపాటు రాస్తారోకోతో వాహనాలు రోడ్డుకిరువైపులా నిలిచిపోయాయి. కార్యక్రమంలో బిర్రు యుగేందర్, జెల్లంపల్లి శ్రీనివాస్, నరేష్, మణికంఠ, సాయిబాబా, ప్రదీప్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కేసీఆర్ హయాంలో తండాలకు మహర్దశ



కురవి: సీఎం కేసీఆర్ హయాంలో తండాలకు మహర్దశ పట్టిందని జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నేరడ శివారు కాకులబోడు తండా జీపీ నుంచి బీమా తండా వరకు రూ.1.20 కోట్లు, జంగిలిగొండ క్రాస్ రోడ్డు నుంచి కాకులబోడు తండా వరకు రూ.1.20 కోట్లతో ఎమ్మెల్యే రెడ్యానాయక్, మంత్రి సత్యవతిరాథోడ్ సహకారంతో బీటీ రోడ్లు మంజూరు కాగా పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని తండాలకు బీటీ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు.

మహిళలు స్వయంశక్తితో ఎదగాలి

పెద్దవంగర : మహిళలు స్వయం శక్తితో ఎదగాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు చిట్యాలలో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 4వ బ్యాచ్ ఉచితకుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజేశ్వరి, జెడ్పీటీసీ జ్యోతిర్మయి, నాయకులు ఐలయ్య, రామచంద్రయ్య శర్మ, పాల్గొన్నారు.

చలో హైదారాబాద్‌కు తరలిన కార్మికులు

నెల్లికుదురు: కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేసి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు చలో హైదారాబాద్‌కు తరలివెళ్లారు. ఎల్లయ్య, రాము, రాంకోటి, ఎల్లయ్య, సుభాన్, వెంకన్న పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రీడలకు విద్యార్థులు ఎంపిక

చిన్నగూడూరు: మండలంలోని జయ్యారం ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 67వ స్కూల్స్ గేమ్స్ జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం ఎం. ఉషశ్రీ తెలిపారు. సెప్టెంబర్ 29, 30 తేదీల్లో నర్సింహులపేటలో జరిగిన జోనల్ స్థాయి ఖో-ఖో పోటీల్లో వినయ్, సందీప్, మహేష్, సంగీత, సింధు, తేజశ్రీ, బిందు, మధుప్రియ, సౌజన్య పాల్గొని ప్రథమస్థానం సాధించారన్నారు. కబడ్డీ పోటీల్లో బి.చరణ్, జి.చరణ్ ప్రథమస్థానం సాధించినట్లు తెలిపారు.

ఖోఖో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కేసముద్రం: కురవిలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో కేసముద్రం విలేజ్‌లోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌కి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చి, ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. ఎంపికైన వారిని ఉపాధ్యాయ బృందం అభినందించింది.

ఎస్‌జీఎఫ్ఐ ఖో-ఖో జట్ల విజయం

కురవి: ఎస్‌జీఎఫ్ఐ ఖో-ఖో జిల్లా స్థాయి అండర్ -14, 17 విభాగాల్లో బాలబాలికల జట్లు విజయం సాధించినట్లు ఎస్‌జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-14 బాలుర విభాగంలో గూడూరు జోన్ మొదటి స్థానం, మరిపెడ జోన్ ద్వితీయ స్థానంలో నిలిచి నట్లు పేర్కొన్నారు. బాలికల విభాగంలో డోర్నకల్ జోన్ మొదటి స్థానం, గూడూరు జోన్ ద్వితీయం స్థానంలో నిలిచాయి. అండర్-17 విభాగంలో బా లుర విభాగంలో మొదటి స్థానం మరిపెడ జోన్, ద్వితీయ స్థానం గూడూరు జోన్, బాలికల విభా గంలో గూడూరు జోన్ మొదటి స్థానం, మరిపెడ జోన్ ద్వితీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు.

దరఖాస్తుల స్వీకరణ

చిన్నగూడూరు: దాశరథి రైతు ఉత్పత్తిదారుల కంపెనీలో సీఈఓగా పని చేయడానికి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఏపీఎం పాపయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు బిజినెస్ స్కిల్స్, వ్యవసాయ అనుభవం కలిగి చిన్నగూడూరు, మరిపెడ, డోర్నకల్ మండల వాసులై ఉండి వ్యవసాయ క్షేత్రాలను పర్యటించలన్నారు. బీఎస్సీ అగ్రికల్చర్ డిప్లొమా, ఎసీ డిగ్రీ ఇక్వేలెంట్ ఆపై చదివిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడునన్నారు. అర్హతల గల వారు డోర్నకల్‌లోని ప్రగతి మండల సమాఖ్య కార్యాలయంలో అక్టోబర్ 9 సాయంత్రం 05 గంటలలోగా దరఖాస్తు చేసుకోగలరని సూచించారు.

స్వామినాథన్ ఆశయాలు నెరవేర్చాలి

కురవి: వ్యవసాయ శాస్త్రవేత్త దివంగత డాక్టర్ స్వామినాథన్ ఆశయాలు నెరవేర్చాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో స్వామినాథన్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో వ్యవసాయరంగంలో విశేష సేవలందించిన స్వామినాథన్‌ను మరచిపోలేమన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన



బయ్యారం: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించటం ద్వారానే తెలంగాణలో సంక్షేమపాలన వస్తుందని భద్రాద్రి జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. గడపగడపకు కాంగ్రెస్‌లో భాగంగా గురువారం మండలంలోని జగ్గుతండాలో ఆయన పర్యటించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సోమేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వీరస్వామి, పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాలి

గంగారం : గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీని బలో పేతం చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రెడ్‌కో చైర్మన్ ఏరువా సతీష్‌రెడ్డి అన్నారు. మండలంలో పార్టీ పార్టీ విస్తృతస్థాయి సమావేశం మండలపార్టీ అధ్యక్షుడు ఇర్ప సూరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కొత్తగూడ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు, అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్, పాల్గొన్నారు.

పంట నష్టపోయిన వారిని ఆదుకోవాలి

గార్ల: తెగుళ్ల మూలంగా మిర్చి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఎస్పీ గార్ల, బయ్యారం మండలాల ఇన్‌చార్జ్ అజ్మీరా వెంకన్న డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో తెగుళ్ల బారిన పడిన మిర్చి పంటను గురువారం ఆయన పరిశీలించారు.

రూప్లాతండాలో శ్రమదానం

కురవి: సీరోలు మండలంలోని రేకులతండా జీపీ పరిధిలోని రూప్లా తండాలో తండాకు చెందిన పారిశ్రామిక వేత్త బానోత్ మహేందర్‌నాయక్ ఆధ్వర్యంలో గురువారం రోడ్డుకిరువైపులా ఉన్న ముళ్ల కంపలను శ్రమదానంతో తొలగించారు. మహేందర్‌నాయక్ తన సొంత ఖర్చులతో సీరోలుకు వెళ్లే మార్గంలో కాంపల్లి క్రాస్ రోడ్డు నుంచి రూప్లా తండావరకు ఉన్న ముళ్లకంపలను డోజర్ సాయంతో తొలగించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కురవి: మండలంలోని నల్లెల్ల శివారు సూర్యతండాలో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సహకారంతో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆత్మ చైర్మన్ తోట లాలయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎర్రంరెడ్డి సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి బ జ్జూరి పిచ్చిరెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్ మండల కో-ఆర్డినేటర్ రమేష్, ఆర్‌బీఎస్ గ్రామ కో-ఆర్డినేటర్ మంచుప్రోలు చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బొడ్డెమ్మ సంబురాలు

కేసముద్రం: మండలంలోని కేసముద్రం విలేజ్, కల్వల గ్రామాల్లో గురువారం రాత్రి బొడ్డెమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడళ్లల్లో బొడ్డెమ్మను ఉంచి, మహిళలు ఆటాపాటలతో సందడి చేశారు.

ముగిసిన ఉద్యమకారుల దీక్షలు

బయ్యారం: తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరుతూ మూడురోజుల పాటు ఉద్యమకారులు చేపట్టిన దీక్షలు గురువారంతో ముగిశాయి. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి భద్రాద్రి జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు భూక్య దళసింగ్‌నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో ఉద్యమకారులు బుచ్చిరెడ్డి, రామారావు, వెంకన్న, వెంకటయ్య, శ్రీనివాసరెడ్డి, వీరభద్రం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే ప్రలోభాలకు..

కేసముద్రం: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బీఆర్ఎస్ నాయకులు ప్రలోభాలకు దిగుతున్నారని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తిస్వామి, మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఝెదల్ల యాదవరెడ్డి విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పీసీసీ సభ్యులు గుగులోతు దస్రూనాయక్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

బయ్యారం: తునికాకు సేకరించిన కూలీలకు రావల్సిన బోనస్ డబ్బులను కాజేసిన అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ నెల 9న నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు ససప పొమ్మయ్య పిలుపునిచ్చారు. బయ్యారంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.

పీహెచ్‌సీలో పండ్ల పంపిణీ

బయ్యారం: ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ కుమార్తె రుద్ర భారతి ప్రియ మొదటి జన్మదినం సందర్భంగా గురువారం మండలంలోని గంధంపల్లి పీహెచ్‌సీలో రోగులకు ఎమ్మెల్యే దంపతులు పండ్లు పంపిణీ చేశారు.

గార్ల : రుద్రభారతి ప్రియ జన్మదిన వేడుకలను మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వేటవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలో కేక్ కట్‌చేశారు. జన్మదినం సందర్భంగా మర్రిగూడెంలో నిర్వహిస్తున్న రుద్ర భారతి ప్రియ మండలస్థాయి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎమ్మెల్యే దంపతులు రూ.90 వేలు విరాళంగా అందజేశారు. ఎంపీపీ శివాజీ, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్‌నాయక్, ఉమేష్ పాల్గొన్నారు.

కానిస్టేబుళ్లుగా ఎంపికైన యువతీ యువకులు

డోర్నకల్ : పోలీస్‌కానిస్టేబుళ్ల ఎంపికకు సంబంధించి తుది ఫలితాల్లో మండలంలోని పలు గ్రామాలకు చెందిన యువకులు ప్రతిభ కనబర్చి ఎంపికయ్యారు. డోర్నకల్‌కు చెందిన సుబ్రమణ్యం, బుడిగ రాజశేఖర్, తేనె సంజీవరావు , బడేటి గణేష్, తీగల నవీన్, మేకల ఉపేందర్, వేల్పుల సుమంత్, తేజావత్ వీరన్న తదితరులు ఉద్యోగాలు సాధించారు.

11 మంది ఎంపిక

కురవి: మండల కేంద్రంలోని ది సోల్జర్స్ డిఫెన్స్ ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ పొందిన 10 మందితో పాటు మరొకరికి కానిస్టేబుల్ ఉద్యోగాలు లభించినట్లు కోచ్ కర్నం సింధూవర్మ గురువారం తెలిపారు. కర్నం నిఖిల్‌వర్మ, జె.అఖిల్, కె.ఈశ్వర్, పి.హనుమంతు, ఆర్.నాగరాజు, బి.సందీప్, టి.నవీన్, బి.రమేష్, బి.గణేష్, జి.వేణు లో ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు.

దంతాలపల్లి: మండలంలోని రామానుజపూరంలో మల్లం గణేష్, అశ్విని, కుమ్మరికుంట్లలో ఉమేష్, శ్రీకాంత్, వీరస్వామి సాధించారు. దాట్లలో భవాని, దంతాలల్లిలో వెంకటేష్, నరేష్, సంంధ్యారాణి, పెద్దముప్పారంలో ఏడుగురు కొలువు సాధించారు.

గూడూరు : మండలంలోని భూపతిపేట, అయోధ్యపురం, పొనుగోడు శివారు టేకులతండా, గూడూరుకు చెందిన నలుగురు యువకులు ఉద్యోగానికి ఎంపికయ్యారు. భూపతిపేటకు చెందిన ఎండి.మక్బూల్‌పాష 19 ఏళ్లుగా ఆర్మీలో సోల్జర్‌గా పనిచేశాడు. అయోధ్యపురానికి చెందిన నరేష్, పొనుగోడు శివారు టేకులండాకు చెందిన నరేష్‌లు డిగ్రీ పూర్తి చేశారు. గూడూరుకు చెందిన బుడిగె శ్రీను టీఎస్ఎస్‌పీ పోలీసు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ, సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు.

మహబూబాబాద్ రూరల్ : మండలంలోని కంబాలపల్లికి చెందిన ఏనుగ జీవన్రెడ్డి, రాచకొండ నవీన్, సందీప్, రాకేశ్, లింగారెడ్డి ఉన్నారు. వేమునూరుకు చెందిన రాజేశ్వరీ, వరుణ్ రాజ్, కొమిరె వినోద్‌లు కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యారు.

అభ్యుదయ పార్టీలను ఆదరించాలి

తొర్రూరు: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యుదయ పార్టీలను ఆదరించాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కోరారు. గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ప్రజాపంథా పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, అధికారుల లంచగొండితనం కనిపిస్తోందన్నారు. తెలంగాణ వస్తే సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తే అవినీతి రాజ్యమేలుతుందన్నారు. కమ్యూనిస్టులు గెలిస్తేనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ప్రజాస్వామిక విలువల కోసం పోరాడే శక్తులతో కలిసి వచ్చే ఎన్నికల్లో ప్రజాపంథా పోటీ చేస్తుందని తెలిపారు. ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, జగన్,వీరన్న, సూర్యం, శ్రీనివాస్, సంతోష్, పాల్గొన్నారు.

ఆర్థికసాయం

మహబూబాబాద్ అర్బన్ : మానుకోట మున్సిపల్ పరిధిలోని శనిగపురం వీరారం తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహించిన ఉట్ల రాంబ్రహ్మాచారి జన్మదినం సందర్భంగా కుమారుడు ఓం ప్రకాష్, రాం బ్రహ్మాచారి భార్య భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులు గురువారం రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. 40 మంది విద్యార్థులకు బ్యాగుల నిమిత్తం రాంబ్రహ్మాచారి జ్ఞాపకార్థం సాయం అందించామన్నారు.